## క్లుప్తంగా

### చట్టాలపై అవగాహన ఉండాలి



అవగాహన కల్పిస్తున్న మేజిస్ట్రేట్ జితిన్‌కుమార్

కడెం: చట్టాలపై విద్యార్థులకు అవగాహన ఉండాలని ఖానాపూర్ జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ జితిన్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు, బాల కార్మికచట్టాలు, తదితర వాటి గురించి తెలియజేశారు. న్యాయవాదులు వెంకట్ మహేంద్ర, బక్కశెట్టి కిశోర్, బొశెట్టి శివకుమార్, రాజశేఖర్, రాజలింగం, పరమేశ్వర్ తదితరులు ఉన్నారు.

### ఎమ్మెల్యేను కలిసిన గ్రామస్తులు



ఎమ్మెల్యే రామారావు పటేల్‌తో వట్టోలి గ్రామస్తులు

లోకేశ్వరం: మండలంలోని వట్టోలి గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు శనివారం భైంసాలోని ఎమ్మెల్యే రామారావు పటేల్‌ను ఆయన నివాసంలో కలిశారు. గ్రామ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, ఆయన సానుకూలంగా స్పందించారు. గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు సాయన్న, భోజారెడ్డి, శంకర్, మల్లేశ్, సాయన్న, గణపతి ఉన్నారు.

### విద్యార్థినికి సన్మానం



మనోరంజనిని సన్మానిస్తున్న నాయకులు

భైంసా: మహారాష్ట్రలోని లాతూర్‌లో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో విద్యార్థిని ప్రతిభ కనబర్చింది. బాసర మండలం కిర్గుల్(బి) గ్రామంలో జెడ్పీ సెకండరీ పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న మనోరంజనిని సర్పంచ్ సుధాకర్‌రెడ్డి శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెను అభినందించారు.

### బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న కాలనీవాసులు

ఖానాపూర్: పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీకి చెందిన నిరుపేద యువకుడు ఎంజాల నరేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. అతడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. దీంతో కాలనీవాసులు, పలువురు దాతలు స్పందించి రూ.61,680 నగదు విరాళాలు సేకరించారు. బాధిత కుటుంబానికి రూ.11,680 అందజేయగా, మిగతా రూ.50వేలను నరేశ్ కుమార్తె ఈశ్వరి పేరిట ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయనున్నట్లు పేర్కొన్నారు. కాగా, ముగ్గురు పిల్లల చదువు కోసం ఏటా నోట్‌బుక్స్, బ్యాగులు అందిస్తానని శాంతినగర్ కాలనీకి చెందిన మామిడిపెల్లి రాజ్‌కుమార్ ప్రకటించారు.

### ఉచిత కరెంట్ కొనసాగింపుపై హర్షం

కుంటాల: సెలూన్లు, లాండ్రీలకు ఉచిత విద్యుత్ కొనసాగిస్తామని ప్రభుత్వం నిర్ణయించడంపై శనివారం కుంటాలలో నాయీబ్రాహ్మణులు హర్షం వ్యక్తంచేశారు. లబ్ధిదారులకు ఉచితంగా 250 యూనిట్ల విద్యుత్ అందించాలని రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించడం హర్షదాయకమని తెలిపారు. నాయీబ్రాహ్మణుల సంఘం మండల కన్వీనర్ గజేందర్, సభ్యులు అవధూత్ పండరి, టి.పండరి, గజ్జారాం, నరేందర్, గంగాధర్ పాల్గొన్నారు.

### పాఠశాల సందర్శన

ఖానాపూర్: మండలంలోని పాత ఎల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలను శనివారం రూమ్ టు రీడ్‌లో భాగంగా ఖానాపూర్, మామడ మండలాల లిటరసీ ఫెసిలిటేటర్ ఎల్.శ్రీనివాస్ సందర్శించారు. ఆయన మాట్లాడుతూ అమెరికాలోని సిటిజన్ ఫండ్‌తో సమకూర్చిన పుస్తకాలను గతంలో పాఠశాలకు అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు కృత్యాలను నేర్పించారు.

# ముగిసిన దరఖాస్తుల స్వీకరణ



సారంగాపూర్: సాయినగర్ లో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ శ్రీదేవి



ఖానాపూర్: దరఖాస్తులు స్వీకరిస్తున్న కమిషనర్



లోకేశ్వరం మండలం రాజూరలో..



తానూరు: దరఖాస్తులు పరిశీలిస్తున్న ఎంపీడీవో



కుంటాల: ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న అధికారులు

భైంసాటౌన్: ఆరు గ్యారంటీల అమలు కోసం నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ శనివారంతో ముగిసింది. చివరిరోజు 12,13 వార్డులకు సంబంధించి సిద్ధార్థనగర్ కమ్యూనిటీ హాలులో అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. 16వవార్డుకు సంబంధించి ఫిల్టర్‌బెడ్ ప్రాంతంలో దరఖాస్తులు స్వీకరించారు. 26 వార్డుల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాల్లో మొత్తం 14,956 దరఖాస్తులు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయావార్డుల్లో దరఖాస్తులు చేసుకోలేనివారి కోసం మున్సిపల్ కార్యాలయంలో కౌంటర్ ఏర్పాటు చేయగా, దరఖాస్తుల సంఖ్య పెరిగే అవకాశముందన్నారు. వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియ ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు.

తానూరు: మండలంలోని 31 పంచాయతీలకు గాను మొత్తం 13,471 దరఖాస్తులు అందినట్లు ఎంపీడీవో శ్రీనివాస్‌రావ్ తెలిపారు. దరఖాస్తులు అందించని వారు ఎంపీడీవో కార్యాలయంలో ఇవ్వవచ్చనని సూచించారు.

సారంగపూర్: ఆరుగ్యారంటీల అమలు దరఖాస్తుల ప్రక్రియ శనివారంతో ముగిసిందని తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో సరోజ తెలిపారు. మండలంలోని స్వర్ణ, లింగాపూర్, సాయినగర్, నాగాపూర్ గ్రామాల్లో చివరి రోజు నిర్వహించామన్నారు. మండలంలోని గ్రామాల నుంచి 16,824 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. రేషన్‌కార్డుల కోసం 4040 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు.

లోకేశ్వరం: రాజూర, పుస్పూర్ గ్రామాల్లో శనివారం ప్రజాపాలన నిర్వహించారు. ప్రజల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. మండల వ్యాప్తంగా మొత్తం 9600ల కుటుంబాలకు గాను మొత్తం 12694 దరఖాస్తులు చేసుకోగా, ఇతర వాటి కోసం 4075 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో సోలమన్‌రాజ్ తెలిపారు. తహసీల్దార్ మోతీరాం, ఇన్‌చార్జి ఎంపీపీ నారాయణ్‌రెడ్డి, సర్పంచులు ముత్తగౌడ్, సంగెం నర్సన్న ఉన్నారు.

నర్సాపూర్(జి): మండలంలోని 13 గ్రామాలకు గాను 8211 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. నర్సాపూర్(జి)లో 1864, రాంపూర్‌లో 873, టెంబుర్నిలో 619, కుస్లీలో 761, అంజనీతండాలో 212, నందన్‌లో 175, బామిని(బి)లో 287, చాక్‌పల్లిలో 834, అర్లి(కె)లో 212, గొల్లమాడలో 1233, తిమ్మాపూర్(జి)లో 367, బూర్గుపల్లి(జి)లో 411, తురాటిలో 363 దరఖాస్తులు వచ్చాయి. అనంతరం వీటిని ఆన్‌లైన్ చేయనున్నారు.

ఖానాపూర్: పట్టణంలోని 12వ వార్డుతోపాటు మున్సిపల్ కార్యాలయంలో మొత్తం 1014 ఆరు గ్యారంటీల దరఖాస్తులతోపాటు ఇతర దరఖాస్తులు 90 వచ్చాయని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి శనివారం తెలిపారు. కౌన్సిలర్ ఫౌజియాబేగం, నాయకులు షబ్బీర్‌పాషా తదితరులు ఉన్నారు.

### అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

భైంసారూరల్: అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే రామారావుపటేల్ అన్నారు. మండలంలోని మహాగాం గ్రామంలో శనివారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆరు గ్యారంటీ పథకాల కోసం అర్హులందరూ దరఖాస్తులు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రాకేశ్, డీఎల్‌పీఓ శివకృష్ణ, ఎంపీడీవో గోపాలకృష్ణారెడ్డి, గ్రామస్తులు ఉన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామారావుపటేల్

నిర్మల్‌టౌన్: పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో శనివారం వార్డు నెం.41 ప్రజాపాలన కార్యక్రమాన్ని బీజేపీ సీనియర్ నాయకుడు, మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ సందర్శించారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

### గల్ఫ్ బాధితులు దరఖాస్తు చేసుకోవాలి

సారంగపూర్: ప్రజాపాలనలో గల్ఫ్ బాధితులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రవాసీమిత్ర లేబర్‌యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు స్వదేశ్ పరికిండ్ల అన్నారు. మండలంలోని స్వర్ణ గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమానికి ఆయన శనివారం హాజరయ్యారు. గ్రామానికి చెందిన బుర్కి నడిపి భూమన్న సౌదీ ఆరేబియాలో రెండేళ్ల క్రితం గుండెపోటుతో మృతిచెందగా ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని భార్య లక్ష్మితో దరఖాస్తు చేయించారు.

### ఆన్‌లైన్‌లో దరఖాస్తుల నమోదు

కుంటాల: ప్రజాపాలనలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో ఆన్‌లైన్ లో వివరాలను నమోదు చేస్తున్నారు. శనివారం వివిధ పంచాయతీ కార్యాలయాల్లో ప్రజల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్ ఖాన్, ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, ఎంపీవో రహీం ఉన్నారు.

## సంక్షిప్తంగా

### మిషన్ శక్తి ఆధ్వర్యంలో అవగాహన

తానూరు: హిప్నెల్లితండాలో శనివారం మహిళా సాధికారత కేంద్రం (మిషన్ శక్తి) ఆధ్వర్యంలో బేటి బచావో, బేటిపడావో కార్యక్రమంలో భాగంగా కిశోర బాలికలు, బాలింతలు, గర్భిణులకు శనివారం అవగాహన కల్పించారు. మిషన్ శక్తి జెండర్ స్పెషలిస్ట్ జ్యోతి, సర్పంచ్ తాన్‌సింగ్, పంచాయతీ కార్యదర్శి రవికాంత్‌రెడ్డి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

### విద్యార్థుల క్షేత్ర పర్యటన

నర్సాపూర్(జి): క్షేత్ర పర్యటనలో భాగంగా మండల కేంద్రం నుంచి 2 కి.మీ దూరంలో ఉన్న దేవుని చెరువు అటవీ ప్రాంతాన్ని శనివారం స్థానికంగా జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు సందర్శించారు. శ్రీ భ్రమరాంబిక మల్లికార్జునస్వామి, ఆంజనేయ, రేణుక ఎల్లమ్మ ఆలయాలు, దేవుని చెరువు, కాళేశ్వరం కెనాల్, పరిసర పంట పొలాలు, అటవీ అందాలను వీక్షించారు. ఇటీవల అక్కడ జాతర జరిగి చెత్తా చెదారంతో ఉన్న ఆలయ పరిసరాలను ఎన్‌సీసీ విద్యార్థులు శుభ్రపర్చారు. హెచ్‌ఎం కిషన్‌రావు, ఉపాధ్యాయులు ఉన్నారు.

### దుప్పట్ల పంపిణీ

ఖానాపూర్: మండలంలోని కొలాంగూడ గ్రామంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం గిరిజనులకు 110 దుప్పట్లు పంపిణీ చేశారు. క్లబ్ సభ్యులు వెంకటస్వామి, సుదర్శన్, సంజీవ్‌రావు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రావు, భూపతిరెడ్డి, సర్పంచ్ గంగామణి, ఉపసర్పంచ్ భీంరావు తదితరులు ఉన్నారు.

### రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

ముధోల్: ముధోల్‌లోని రబీంద్ర పాఠశాల విద్యార్థులు డి.కావేరి, ఎస్. అక్షయలు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికై నట్లు ప్రిన్సిపాల్ సాయినాథ్ తెలిపారు. ఈనెల 4న నిర్వహించిన జిల్లా జూనియర్స్ స్థాయిలో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికై నట్లు పేర్కొన్నారు. వీరిని కరస్పాండెంట్ రాజేందర్, ఉపాధ్యాయులు అభినందించారు.

### పంట వివరాల నమోదు

నర్సాపూర్(జి): మండలంలోని గొల్లమాడ, చర్లపల్లి, డొంగుర్గావ్ గ్రామాల్లోని పంటల వివరాలను క్లస్టర్ ఏఈవోలు చంద్యాల గణేశ్, భాగ్యలక్ష్మి, రమ్య శనివారం నమోదు చేసుకున్నారు. రైతులు ఏ పంట, ఎంత విస్తీర్ణంలో వేశారు, ఏ దశలో ఉంది తదితర వివరాలను నమోదు చేస్తున్నారు. అనంతరం పంటలను పరిశీలించి రైతులకు సలహాలు, సూచనలు చేశారు.

### కొనసాగిన కార్మికుల నిరసన

నిర్మల్‌టౌన్: పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులు చేపట్టిన నిరసన కొనసాగింది. శనివారం నాటికి నాల్గోవ రోజూ చేరింది. పలువురు ప్రజాసంఘాల నాయకులు వారికి మద్దతు తెలిపారు.

### లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో పూజలు

లోకేశ్వరం: మండలంలోని బాగాపూర్‌లోని లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో మన్మద్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పూజలు చేశారు. విహారయాత్రలో భాగంగా శనివారం అక్కడికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టతలను విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. హెచ్‌ఎం నగేశ్, ఉపాధ్యాయులు లింగన్న, భూమన్న ఉన్నారు.

### నేడు ఉచిత వైద్యశిబిరం

సారంగపూర్: మండలంలోని చింబోలి(బి) గ్రామంలో శ్రీఆదిత్య ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ఆసుపత్రి పీఆర్వో విజయ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉచిత 2డీ, ఈకో, గుండె సంబంధిత వ్యాధులకు సంబంధించి వైద్యపరీక్ష చేస్తారని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శిక్షణ

నిర్మల్‌టౌన్: పట్టణంలోని గండిరామన్న సాయిబాబా ఆలయం సమీపంలో పాత క్రికెట్ క్యాంపు వద్ద క్రికెట్ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జిల్లా కోచ్ రామరాజు ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న అండర్–14,16 విభాగాల వారీగా ఈనెల 10వ తేదీ వరకు అడ్మిషన్లు తీసుకోవాలని సూచించారు. వివరాలకు 9912939724 సెల్‌నంబర్‌లో ఫోన్ చేయాలని సూచించారు.

### డైరీ ఆవిష్కరణ

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని విశ్వేశ్వరయ్య భవన్‌లో శనివారం పద్మశాలి ఇంజినీర్ల డైరీ (టీపీఈవీఎస్)ని సభ్యులు ఆవిష్కరించారు. టీపీఈవీఎస్ అధ్యక్షుడు మిట్టపల్లి మధుకర్, కార్యదర్శి బూర ఉమాశంకర్, చక్రధర్, వెంకటపతి, అశోక్‌కుమార్, సందీప్ కుమార్, శంకరయ్య తదితరులు ఉన్నారు.

### బంగారు మైసమ్మ ఆలయ ఉత్సవాలు

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని పింజారిగుట్ట బంగారు మైసమ్మ అమ్మవారి ఆలయ ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి మహిళలు పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేపట్టారు. ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు ఉన్నారు.

### పరామర్శ

లోకేశ్వరం: మండలంలోని పుస్పూర్‌కు చెందిన కోనాజీ నర్సారెడ్డి, సిందే మాధవ్‌రావు, రాజూర గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు ఓరికే పోతన్న అన్న కూతురు ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందారు. ఎమ్మెల్యే రామారావు పటేల్ శనివారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. బీజేపీ నాయకులు రమేశ్, జయసాగర్‌రావు, ప్రసాద్, శ్రీధర్, చిన్నరావు, లింగాల పోతన్న, మోహన్‌రెడ్డి, లింగన్న, గన్ను వెంకట్‌రెడ్డి ఉన్నారు.



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

# దళారులను నమ్మి మోసపోవద్దు

• ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

కడెం: ప్రభుత్వ పథకాలను ఇప్పిస్తామనే దళారులను నమ్మి ప్రజలు మోసపోవద్దని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో శనివారం లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దస్తురాబాద్ మండలంలో పింఛన్ ఇప్పిస్తామని దళారులు ఇటీవల రూ.6 వేలు తీసుకున్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. దళారుల మాటలను నమ్మవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వామని, అర్హులందరికీ పథకాలు అందుతాయన్నారు. కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అటవీ అధికారులు చిన్నపాటి విషయాలను పట్టించుకుని ప్రజలపై కేసులు బనాయించడం సరికాదన్నారు. మానవీయ కోణంలో ఆలోచించి వారి సమస్యను పరిష్కరించాలన్నారు. మండలంలో ఇసుక దందా జోరుగా సాగుతుందని, లారీల్లో ఇతర ప్రాంతాలకు ఇసుకను తరలిస్తున్నవారిపై చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అలెగ్జాండర్, తహసీల్దార్ రాజేశ్వరి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బరుపటి రమేశ్, మల్లేశ్, వాజీద్‌ఖాన్, వెంకటేశ్, సలీం, రహీం, భూషణం, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో 100కు డయల్ చేయాలి



అవగాహన కల్పిస్తున్న షీటీం పోలీసులు

నిర్మల్‌టౌన్: ఆపదలో ఉన్నవారు 100 డయల్ చేయాలని షీటీం ఎస్సై సుమంజలి పేర్కొన్నారు. జిల్లాకేంద్రంలోని సోమవార్‌పేట్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు షీటీం ఆధ్వర్యంలో శనివారం అవగాహన కల్పించారు. 100 డయల్, సీసీ కెమెరాలతో లాభాలు, బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థ, కమ్యూనిటీ పోలీసింగ్, మానవ అక్రమరవాణా, మద్యపాన నిషేధం, ఆన్‌లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం, టోల్‌ఫ్రీ నెంబర్ 1930 తదితర అంశాల గురించి తెలియజేశారు. అత్యవసర సమయంలో షీటీం నెంబర్ 8712659550కు ఫోన్ చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు, షీటీం పోలీసులు ఉన్నారు.

# అధికారుల గైర్హాజరుపై గ్రామస్తుల ఆగ్రహం



సమస్యలను విన్నవిస్తున్న గ్రామస్తుడు

ఖానాపూర్: మండలంలోని కొలాంగూడలో పీవీటీజీ గిరిజనుల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన పీఎం జన్‌మన్ గ్రామసభకు పలువురు అధికారుల గైర్హాజరుపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తహసీల్దార్ పరిమల్ బౌమిక్, ఎంపీడీవో బాలె మల్లేశంతోపాటు పలువురు అధికారులు హాజరై గ్రామస్తుల సమస్యలు తెలుసుకుని దరఖాస్తులు స్వీకరించారు. విద్యాశాఖ, జిల్లా అధికారులు లేకుండా సభను నామమాత్రంగా నిర్వహించారని గ్రామస్తులు ప్రశ్నించారు. ఇప్పటికైనా కలెక్టర్, ఐటీడీఏ పీవో ప్రత్యేక చొరవతో పూర్తిస్థాయిలో అధికారులతో గ్రామసభ నిర్వహించి కొలాం గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు. సర్పంచ్ గంగామణి, ఉపసర్పంచ్ భీంరావు, అధికారులు చంద్రశేఖర్, సరిత ఉన్నారు.

# కేంద్ర పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

కడెం: కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కడెం టీజీబీ మేనేజర్ అంజచారి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గొళ్ల వేణుగోపాల్ కోరారు. వికాసిత్ సంకల్పయాత్రలో భాగంగా మండలంలోని కొండుకూర్‌లో కేంద్ర పథకాలపై శనివారం ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం వికాసిత్ భారత్ క్యాలెండర్లు, కరపత్రాలు పంపిణీ చేశారు. బీజేపీ మండల ఉపాధ్యక్షుడు రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేశ్, నాయకులు రవీందర్‌గౌడ్, రవీందర్‌రెడ్డి ఉన్నారు.

# అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ

సోన్: మండలంలోని కడ్తాల్ గ్రామంలో అయోధ్య రాముడి పూజిత అక్షింతలను భక్తులు శనివారం ఇంటింటికీ పంపిణీ చేశారు. అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలకు గ్రామంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఊరేగింపుగా వెళ్లి ఇంటింటికీ తిరుగుతూ పంపిణీ చేశారు. ఈనెల 22న రాముడి విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా ప్రతీ ఇంట్లో ఐదు దీపాలు వెలిగించాలన్నారు.

కుంటాల: అందాకూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అయోధ్య రాముడి అక్షింతలను భద్రపర్చారు. మహిళలు మంగళ హారతులతో శోభాయాత్ర నిర్వహించిన అనంతరం శనివారం ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రట్రస్ట్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

లోకేశ్వరం: హవర్గ, కిష్టాపూర్ గ్రామాల్లో అయోధ్య అక్షింతలను బీజేపీ నేతలు ఇంటింటికీ పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తులు పూజలు నిర్వహించారు. బీజేపీ నాయకులు సుమన్‌కుమార్, సాయికిరణ్, ముత్యం, మహేందర్‌రెడ్డి, గజ్జారాం, సందీప్, ప్రవీణ్, మురళీ, ప్రసాద్ ఉన్నారు.



సోన్: కడ్తాల్ గ్రామంలో అక్షింతలు పంపిణీ చేస్తున్న భక్తులు

కడెం: అంబారిపేట్‌లో అయోధ్య అక్షింతలను ఊరేగింపు చేశారు. మండలకేంద్రంలోని సీతారామచంద్రస్వామి ఆలయం నుంచి తీసుకువచ్చిన అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. సర్పంచ్ లక్ష్మి, ఉపసర్పంచ్ ఎల్లయ్య, ఎంపీటీసీ సింధూజ, గ్రామస్తులు ఉన్నారు.

లక్ష్మణచాంద: మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటికీ అయోధ్య అక్షింతలను పంపిణీ చేశారు. దీంతో అయోధ్య రామమందిరం ఫొటో అందజేశారు. సర్పంచ్ ముత్యంరెడ్డి, బీజేపీ నేతలు అడ్వాల రమేశ్, రంజిత్, గంగాధర్, రవికిరణ్, గంగాధర్, గణేశ్, రాజు పాల్గొన్నారు.

నిర్మల్‌టౌన్: పట్టణంలోని శాస్త్రినగర్ కాలనీలో శనివారం అయోధ్య అక్షింతల శోభాయాత్ర నిర్వహించారు. కాలనీవాసులు, మహిళలు శ్రీరాముని చిత్రపటంతో పాల్గొన్నారు. అనంతరం ఇంటింటికీ అక్షింతలు అందజేశారు. కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మణచాంద: అక్షింతలు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

ఖానాపూర్: మండలంలోని సత్తనపల్లిలోని హనుమాన్ ఆలయం నుంచి పురవీధుల గుండా పల్లకీలో అయోధ్య అక్షింతల శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. దారి పొడవునా మహిళలు మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. ప్రభాకర్, విజయ్, బక్కన్న, నర్సయ్య, అమృనాయక్, సత్యనారాయణ, లక్ష్మీనర్సయ్య, ఇబ్రం, శ్రీనివాస్, అభి, రమేశ్ ఉన్నారు.

# జీవన ఎరువులపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

సోన్: మండలంలోని కూచన్‌పెల్లి గ్రామంలో రైతులకు వరిలో భాస్వరాన్ని కరిగించే జీవన ఎరువులపై వ్యవసాయాధికారులు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమిలో కరగని స్థితిలో ఉన్న భాస్వరాన్ని కరిగించే జీవన ఎరువులు వాడాలని సూచించారు. దీంతో కరగని స్థితిలో ఉన్న భాస్వరం కరిగి మొక్కలకు అందిస్తుందన్నారు. దీనివల్ల పంట ఎదుగుదలకు తోడ్పాడుతుందని తెలిపారు. ఏవో వినోద్‌కుమార్, ఏఈవో అంబాజీ, సర్పంచ్ రాజేందర్, ఉపసర్పంచ్ సాయినాథ్, ఎంపీటీసీ రాజేశ్వర్, లింగన్న, శివారెడ్డి పాల్గొన్నారు.

### ఆక్రమణను తొలగించాలి

ఖానాపూర్: పట్టణంలోని ఉర్దూమీడియం పాఠశాల ముఖద్వారం గేటు ప్రాంతంలో చేసిన ఆక్రమణను తొలగించాలని మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్‌ను తిమ్మాపూర్ వీడీసీ నాయకులు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల లోపలికి వెళ్లే గేటు ముందే ఆక్రమణ చేసి కూరగాయల దుకాణం ఏర్పాటు చేశారన్నారు. దీన్ని తొలగిస్తే గ్రంథాలయానికి వచ్చి వెళ్లే పాఠకులతో పాటు సమీపంలోని కూరగాయల మార్కెట్‌కు వచ్చే వారికి పార్కింగ్ స్థలానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని విన్నవించారు. వీడీసీ అధ్యక్షుడు బీసీ రాజన్న, నాయకులు దేవేందర్, రాజగంగన్న, సుమన్,కిశోర్, నేత శ్యాం, నాగరాజు, ప్రదీప్, గంగనర్సయ్య, సాబిర్ పాల్గొన్నారు.

# ఉద్యమకారులను గుర్తించాలి



మాట్లాడుతున్న చాకటి లస్మన్న

కుంటాల: రాష్ట్ర సాధనలో భాగస్వాములైన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా నాయకుడు చాకటి లస్మన్న డిమాండ్ చేశారు. కుంటాలలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉద్యమంలో కేసులు ఉన్నవారినే కాకుండా, ఉద్యమంలో పాల్గొన్నవారిని గుర్తించాలన్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని నియమించాలని కోరారు. అర్హులందరికీ 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించాలన్నారు. సమావేశంలో అమ్మనాన్న ఫౌండేషన్ చైర్మన్ యం.ఆంజనేయులు, అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దిగంబర్ పాల్గొన్నారు.